Telugu Bi-Weekly in Andhra Desa. The only Telugu NewsPaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు-దక్కను

టెలిగ్రాం GOLAKONDA PATRIKA HYDERABAD Dn.

సంపుటము ౫ | ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ బ ౪ బుధవారము 6-5-31 | సంచిక ౭౬

గ్రామజన దరువులు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కావలెను

[illegible]

౧. [illegible]
౨. [illegible]
౩. [illegible]
౪. [illegible]
౫. [illegible]
౬. [illegible]
౭. [illegible]

[illegible]

[illegible]

సూచనము

[illegible]

మేనేజర్
గోలకొండపత్రిక

గాంధీ మహాత్ముని హితబోధ

పాశ్చాత్య వ్యామోహముచేత భారతీయ సభ్యతను నశింపజేయరాదు

యంగిండియాలో మహాత్ముడు వ్రాసిన వ్యాసము

కౌపీన సత్యము

నేను ఢిల్లీలో పాశ్చాత్య వ్యామోహమున బడి భారతీయ సభ్యతను నశింపజేయరాదని చెప్పియుంటిని. [illegible] గొందరు భారతీయ సభ్యత యనగా, కౌపీన సభ్యత గా యని భావించి యుండిరి. నేను మొదటిసారి ౧౯౨౧ లో మధురయందు కౌపీన ధారణము గావించితిని. అది నాకు విధికృతమైన యావశ్యకము. కౌపీనము సామాన్యులకు చిహ్నమైనది. నా విధముగనే భారతీయ సభ్యతకు ప్రతిబింబమే యగునా! భారతీయ సభ్యత యిప్పటి దేశకాల మహిమను భావితమైన అనేక మతముల సంయోగ సముద్భూతములైన విజ్ఞానముల సంస్కృతియైనది. ఆ విధముగనే ఇస్లాము సభ్యత అరేబియా, టర్కీ, ఈజిప్టు, భారతదేశ దేశముల యందొక్క విధముగ నుండక యా యా దేశముల మహిమచేత ననుభావితమై యున్నది. మన సభ్యత కేవలము హిందువులది గాని, మహమ్మదీయులది గాని పూర్ణముగ గాదు. వీనియన్నిటి సమ్మేళనమగుచు. కేవలము ప్రాగ్దేశ సంప్రదాయ స్వరూపమగు నాయుష్యులో నట్టి సభ్యతయే యున్నది. యూరపియను సభ్యత యూరపియనుల కనుకూలము కావచ్చును. కాని మనము దాని ననుకరింపబూనినచో నది నాశన హేతువగుట తప్పదు. భౌతిక సంపదలకై విరోధికముగ ప్రాకులాడుటయు, వాని ననంతముగ పెంచుకొనుటయు మహాదోషము, ఆశయములో యూరపియనులే తమదృష్టిని త్రిప్పుకొనవలెనని యున్నదని చెప్పుటకు సాహసించుచున్నాను. లేనిచో వారిని దాసులుగా జేసికొన్న యా పాశ్చాత్యదేశముల భారముచే వారెన్నటికో క్రుంగిపోక తప్పదు, నా బుద్ధి ప్రాయము తప్పుకావచ్చును గాని భారతదేశమిట్లు బంగారపు జింక కొరకు పరువెత్తుట మృత్యువదనము ప్రవేశించుటయే యగును. మన హృదయములపై నొక పాశ్చాత్య తత్వవేత్త చెప్పిన సాధుజీవనము, ఉన్నత భావనము, అను వాక్యమెన్నటికిని చెరిగిపోకుండునట్లు చిత్రించుకొందముగాక! నేడు కోట్లకొలది ప్రజలున్నత జీవనము గడుపజాలరనుట నిశ్చయము. కాని ప్రజల కొరకు తత్వవివేచన మొనర్చు మన మున్నత భావనమని యున్నత జీవనమునకు ప్రాకులాడుటచే ప్రమాదము వాటిల్లగలదు.

ఖద్దరు ప్రాముఖ్యత

విదేశ వస్త్ర బహిష్కారణమున జయము నొందితిమి కదా యని మనము మైమరచి దాని అత్యవసరమును, అంతర్భావములను విస్మరింపరాదు, ఈ బహిష్కారమును ముఖ్యముగ గ్రామజనులకు లాభము కలుగు రీతిని ఉపయోగింపకుందుమేని దాని ప్రధాన ఉద్దేశమే చెడిపోవును. వారికి లాభము కలుగజేయనన్నచో దేశము చెల్లదు. కను స్వదేశ వస్త్రములకంటె ఖద్దరుకు ప్రధానము నిచ్చి తీరవలయును, ఎంత ముతకగా నున్నను సరే ఖద్దరునే ధరింపవలయును. ఈనాటి వ్యవసాయ ప్రస్తుత పరిస్థితి విపరీతముగ పడిపోయినది. అన్ని ధరలును పడిపోయినవి. అందుచేత గ్రామజనులు చిక్కులపాలగుచున్నారు. ఋణసాయము వ్యవసాయపు ఖర్చులకైనను చాలుట లేదు. ప్రత్తిపంట ధరలును, తక్కిన వ్యవసాయదారులను గూడ నాలుగైదింతలు క్రిందు చేసి డబ్బు సేకరించుకొనజాలకున్నారు. ఖద్దరుడిపోలలో నూలు [illegible] విక్రయింపబడకున్నది. క్రిందటి సంవత్సరముకంటె [illegible] నిల్వ అత్యధికమైనది. ఈ [illegible] ఖద్దరు వినియోగము [illegible] గ్రామములకు [illegible] ప్రతిపాదింపవలెనని నమ్ముచున్నది. కొత్తగ నిప్పటిలో ఖద్దరు ధరింపవలసినవారు [illegible] ఖద్దరు బహిష్కారమునకు [illegible] గ్రామజనులకు [illegible] మొనర్చుటకును గూడ [illegible]

గుజరాతు రయతు

ఏదో పేరుపెట్టి యొకట్కా హానికట్కా యతను [illegible] తెలుపు లేక దేశమునకు! అట్లే గుజరాతు రయతు భూస్వామిపై [illegible] వారి భూములను వివరింపవేయుదు, కాని దినములక్రిందట గుజరాతు రయతు లొడంబడికను పరిగా నిర్వహింపుటలేదని చెప్పగా పత్రికలో యదర్శావార్త చెల్పుట విచారకరమని నేనొక విలేకరితో చెప్పియుంటిని. అనగా గుజరాతు రయతు [illegible] పన్నులు చెల్లింపుట లేదనిరి. ఈ మాట మొదట విని నవ్వుకొనె నమ్మకపడితిని గుజరాతు రయతు లెంత తీవ్రదశలోనున్నను పన్నులు చెల్లించి వైచి యొడంబడికను పూర్ణముగ నిర్వహింతురని విశ్వాసము కొంటిని. ఆ యొడంబడికలో [illegible] బార్డోలీ, బెల్జు ప్రాంతముల చాల మనుష్యులను మార్చి ౧౫ తో ముగియు [illegible] రూపాయల మాత్రమే నమోదైనవని ఢిల్లీలో నాకు చెప్పిరి, అనగా నొడంబడిక జరిగిన తరువాత వసూళ్లు మందగించినవని తేలినది. ఈ యొడంబడిక మార్చి ౫ తేదీని ప్రకటింపబడినది సర్దారు వల్లభాయితో నేను మార్చి ౧౫ వ తేదీని బార్డోలీ కి వెళ్లితిని నేను వచ్చి రయతులు నిల్వకు రమ్మని పిలుచుటకు నాలేమియు జేయుటలేదు. తరువాత మార్చి ౧౬ తేదీ మొదలు బార్డోలీ తాలూకా గ్రామములయందు వసూళ్లు ౩౦ మొదలు ౪౦ వేల వరకు దినదినాభివృద్ధి నొందినవి. ఏప్రిలు ౩౦ తేదినాటికి ౧ లక్ష ౫౬ వేల [illegible] రూపాయలు వసూలయినవి, బార్డోలీ రయతు లొడంబడికను చక్కగా నిర్వహించిరనియే నా యుద్దేశము. ఇంకను వారిభూములు వారికింకను దక్కలేదు, అందు గొన్ని యితరులకు గూడ అమ్మి వేయబడినవి పూర్వపు పటేళ్లు తలాటీలు వారి యుద్యోగములను మరల పొందలేదు బందీలైనవారు విడుదల కాలేదు ఇంకను గొన్ని కేసులు పెండింగులోనే యున్నవి కావున యింతటితో నేను తెలుపదలచునదిదే. స్థానిక అయిన ప్రభుత్వోద్యోగులతో స్నేహభావము నుంచుకొనుట కెంతయో కష్టముగా నున్నదని చెప్పవచ్చును దానికి ఫలముగా గవర్నమెంటువారు తీర్పవలసిన కృత్యము లెన్నియో మిగిలిపోయినవి అందును నన్ని యెన్నడో తీర్పవలసి యుండెను రయతుల కష్టములను [illegible] నిమిత్తమాడకపోయినను, నది చేసెదమని చేసినను చెదరింపులు గండక త్రైకలనై వారి శిరస్సులపై వ్రేలాడుచున్నవి. ఈ కంటకమైన జిల్లాలో ప్రారంభమైనది [illegible] ఒడంబడిక కుదరదనియు తాత్కాలికమైనదైనను దాని శాశ్వతమొనర్పుటకు ప్రయత్నములు జరుగుచున్నవని యుజ్ఞానమే యున్నట్లు లేదు నామార్గములో చాల యిబ్బందికరములు కలుగుచున్నవి అగుగాక! ఎట్లైనను [illegible] ఒడంబడికను భగ్నము కానియని ఇర్విను ప్రభువునకు నేను వాగ్దానము చేసియుంటిని ఆయొడంబడిక పెద్ద మనుష్యుల యొడంబడిక యని పిలువబడినది నేను కాంగ్రెసు వారిచేత నా యొడంబడికను నిర్విఘ్నముగ నిర్వహింపజేయవలయునని కోరినట్లే ఇర్విను ప్రభువు తన గవర్నమెంటువారిచేతగూడ నా యొడంబడికను నిర్వహింపజేయుటకు మనఃస్ఫూర్తిగ ప్రాకులాడి యుండెను, కాని కనేక [illegible] గూడ నున్నవి ఈ విషయమై యింతకంటె నను విప్పిచెప్పుట నాకు కష్టముగనే యున్నది. కానియిక నాకోశములో దుర్బలమ [illegible] దుర్వ్యవహారములు లేనందున మనమాట చాపలేకున్నాను, సత్యాగ్రహికి ప్రజాభిమతము, ఆత్మార్పణము వినా వేరే యాయుధము లేదు. [illegible] చెప్పకొనకుందుముగాక! నేడు జరిగించుచున్న యీ యుద్ధము విచ్చిపోయినదని యీ మానవ రంగములో ప్రకటింపగల్గుటకై పరమేశ్వరుని ప్రార్థించుచుందును

హిందూ ముస్లిం సమస్య

సత్యాగ్రహి నగు నేను పూర్తిగా లొంగిపోవుట మిక్కిలి ఫలప్రదమగునని నమ్మియున్నాను. సరియైన హింద [illegible]

ఈ విషయములో మెజారిటీ సంఘము వారేమి చేసినను [illegible] నిరాకరింపకుండ నే హిందువులు మైనారిటీలు కోరినదంతయు నిచ్చివేయవచ్చును. కాని హిందువులు మెజారిటీ సంఘముగా నున్నను మైనారిటీ సంఘముగను పూర్తిగా లొంగుటవలన ఉత్తరోత్తర మేమియు నష్టపడరని సత్యాగ్రహినగు నేను చెప్పుదును.

భారతీయులు ఆంగ్లేయులకేల లొంగరాదు?

దుష్టులకు లొంగిపోవలెనని నేను సలహా నివ్వను. సత్యాగ్రహుల నియమావళిలో పశుబలముచేత లొంగిపోవుట యను నిబంధన [illegible] లేదు. కష్టములను పడుకొనుట యగును. కాని దుష్టుల [illegible] లొంగుట కాదు, సత్యాగ్రహి యొక్క లొంగుబాటు ఆతని బలము మీద నాధారపడియుండవలెను గాని బలహీనతపై నాధారపడియుండరాదు. నేను సలహానిచ్చిన లొంగుబాటు గౌరవమును వదలుకొనరాదు [illegible] శాసనసభ్యత్వ స్థానములను ఉద్యోగస్థానములను [illegible] గౌరవప్రదమేమియు లేదు వానిని రక్షింపకుండుటయందు గౌరవమేమియు లేదు ఆంగ్లేయుల [illegible] ప్రజలచేత [illegible] గర్వము [illegible] సభ్యత [illegible] కొన్నిచోట్ల [illegible] కొన్నిచోట్ల [illegible] చెప్పుటకు వలనుపడదు

సంస్థాన ప్రజామహాసభ బొంబాయి

కార్యనిర్వాహక సమావేశము

ఏప్రిలు నెల ౩౦ వ తేదిన బొంబాయి నగరమునందు సంస్థాన ప్రజామహాసభ యొక్క కార్యనిర్వాహక సంఘ సమావేశము కార్యాలయభవనమున జరిగెను. ఎ. వి. ఠాకరుగా రధ్యక్షత వహించిరి. ఇందు కార్యదర్శియగు మణిలాలు కొఠారిగారి [illegible] సూచనలు చర్చింపబడెను. బలవంతరాయి, జి. మెహతా, వి. ఆర్. సురాయియా గారలు కరాచీయందు గాంధీ మహాత్మునితోను సంస్థానప్రజల నాయకులతోను జరిగిన సంభాషణలను వివరించిరి. అనంతరము తీర్మానములేక గ్రీవముగ నంగీకరింపబడెను:—

(౧) ౧౯౩౧ వ సం॥ర మే నెల ౨౦ వ తేదిన ఈ సంఘము మద్రాసు లో బొంబాయి సంస్థాన ప్రజల మహాసభలనేక పరముట్లకై చేసిన తీర్మానములు మణిలాలు కొఠారి గారికి పంపవలయుననియు ఈ విషయములో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు ఎ. వి. ఠాకరుగారి కధికారమొసగబడు చున్నదనియు ఈసంఘము వారు తీర్మానించుచున్నారు.

(౨) సంస్థాన విషయములో ఏ రాజకీయ పక్ష సంబంధముండరాదనియు సంస్థానప్రజావిషయమున అన్ని రాజకీయ పక్షముల వారును ప్రయత్నించుటకు వీలుగ నుండవలయుననియు; కనుక సంస్థాన ప్రజామహాసభ కాంగ్రెసు యాజమాన్యమున నది జరుపుట వాంఛనీయముకాదనియు, ఈసంఘమువారు తలంచుచున్నారు.

(౩) ఎ. వి. ఠాకరు, కేల్కర్, సురాయియా, [illegible] శాస్త్రి, కపాడియా, అభయంకరు, మెహతా, త్రివేది, మున్నగువారలుగల సంఘము ౧౦ రోజులలోపల మహాసభను ఎచట ఎప్పుడు జరుపుటకు తీర్మానించునో నచట జరుపుటకు తీర్మానించుచున్నారు

గ్రామసమాచారములు

సూర్యాపేట

(మా విలేఖరి)

కాలస్థితి

ఎండలు మిక్కుటముగా నున్నవి. జనులు నీటికై కడు ప్రయాస పడుచున్నారు.

జమాబంది

జమాబందికై దువ్వూరి తాలుకదారుగారు [illegible] కోదాడ క్రిందటనే దేశాలు వెళ్ళియుండెను. పాపము పటేలు పట్వారీలు జుర్మానాలు పడునేమోయని వారము రోజులనుండి హోటళ్లలో తినుచు దువ్వూరి తాలుకదారుగారికై వేచియున్నారు. వీరి యిక్కట్లు జమాబంది త్వరలో కూడ [illegible] వారు [illegible] చేయుదురా

బక్రీదు పండుగ

ఇచ్చట బక్రీదు పండుగ శాంతముగ జరిగినది, కొంచెము మాటలన్నియు [illegible] పోలీసువారికి ప్రయాస [illegible] యుండవలసి కలిగెను.

విద్యార్థి సంఘము

సంఘము కొట్టుమిట్టాడుచుండె. విద్యార్థులయందు ఐకమత్యము లేనిచో [illegible] గ్రంథాలయమున [illegible] చున్నారు.

నిజాముపేట

(మా విలేఖరి)

కాలస్థితి

ఎండలు బాగుగ కాయుచున్నవి. ఉదయము 8 గంటలనుండి చల్లనిగాలి వీచుచున్నను [illegible] యున్నవి.

పరశురామ ప్రీతి

రామాయంపేటలో నొక పేద పంజారి స్త్రీ ప్రతి రోజు వాడుకగా కూలికి ఇంటికి తాళము వేసి వెళ్లగా నుదయము ఇంటికి వచ్చునప్పటికి ఇల్లంటుకొని భస్మమై పోగా చూచుచు [illegible]

బక్రీదు పండుగ

బక్రీదు పండుగ మహమ్మదీయులచే సంతోషముతో జరిగినది.

పల్వంచ సంస్థానము

(స్వకీయ విలేఖరి)

అశ్వారావుపేట

[illegible] నిమిత్తము [illegible] గారు దయచేసి [illegible] గ్రామములో నివసించిరి.

[illegible] పేష్కారుగారు సాయంకాలము [illegible] తెలియుచున్నది.

ఈ సంస్థాన యువరాజు [illegible] దయచేయు [illegible] జరుగుచున్నవి.

ఇచ్చటి గ్రంథాలయము [illegible] పని చేయుచు [illegible] గ్రంథాలయము [illegible]

కుక్కునూరు

ఈ మధ్య కుక్కునూరు ౨౦ యిండ్లు తగులబడిపోయినవి. వీనితోబాటు ధాన్యము [illegible] గృహోపకరణములు కూడ కాలిపోయినవి. తిరిగి పాకలు కట్టుకొనుటకు, పుస్తకములకు లోకల్‌ఫండువారు రు ౨౦౦ లు మంజూరు చేసిరి. మరల గడ్డియిండ్లుగాక [illegible] మంజూరు అయిన [illegible] శాశ్వత భవనము [illegible] కూడ ఏర్పాటు జరుగగలదని తెలియుచున్నది.

దగ్ధ గ్రంథాలయము

దీని పునరుద్ధరణమునకై త్వరిత ప్రయత్నములు జరుగుచున్నవి. ఏప్రిలు ౨౬ వ తేదిన భవన నిర్మాణమునకు పునాదులు వేయబడినవి. రు ౨౫౦ లు వాగ్దానములైనవి. రు ౩౦౦ లు నిల్వయున్నవి. వాగ్దానము లొసంగినవారలు వానిని యిచ్చి పని జరిగించుచున్నారు. కొద్దిరోజులలో పైపని పూర్తి కాగలదు. ఈ సంస్థానప్రజలెల్లరు సహాయము నొసంగగలరని యాశించుచున్నాము.

శ్రీ యువరాజుగారి ఆగమనము

ఈ సంస్థాన భవిష్యత్ప్రభువరేణ్యులగు శ్రీ యువరాజా విజయ [illegible] బహద్దరువారు బూర్గుంపాడు నుండి మోటారుమీద విచ్చేసిరి. ఇదియే వీరి సంస్థానమునకు ప్రథమాగమనము. గ్రామములో విడిది గృహము అలంకరింపబడెను. గ్రామస్థులెల్లరు [illegible] తండోపతండములుగ వీరిని సందర్శింపవచ్చిరి. స్వాగత పద్యములు చదువబడెను. దగ్ధ గ్రంథాలయ పక్షమున శ్రీయుత [illegible] శర్మగారు శ్రీవారికి స్వాగతపత్రము సమర్పించిరి. దీనిని వీరు దీనస్వరముతో చదువుచున్నప్పుడు [illegible] గ్రంథాలయ విషయమై ఆలోచించెదనని సెలవిచ్చిరి. ప్రజలను తమ కష్టసుఖముల గురించి చెప్పుకొన కోరగా, గ్రామములోని మంచినీళ్ల [illegible] గురించియు, రకరకముల కష్టములగురించియు, మహజరు సమర్పించిరి. శ్రీవారి ప్రథమాగమన సందర్శన మహాభాగ్యము తమ సంస్థాన ప్రజల భావి భాగ్యోదయమునకు శుభచిహ్నమై, దగ్ధ గ్రంథాలయ పునరుద్ధరణమునకు [illegible] సహాయము మొదలగునని కాంక్షించుచున్నారము.

కల్తీ పాల విక్రయము

మదరాసులో పాలు విక్రయించువారికి జుర్మానా

భోజన పదార్థములను వేరొక పదార్థము కల్పి చెరచుట నివారించు శాసనము ప్రకారము మదరాసు కార్పొరేషను అధికారులు బజారులలో పాలు, టీ, కాఫీ, విక్రయించువారిపై అభియోగములను తెచ్చిరి.

మే నెల 1 తేదిన చింతాద్రిపేట నివాసుడగు [illegible] అను పాలు విక్రయించువానికి మూడవ రాజధాని మాజిస్ట్రేటు జుర్మానా విధించెను. ఇతడు ౪౫ పాళ్లు నీరు కలిపిన పాలను విక్రయించెను. ఇదే విధముగ ఇతర గొల్లవాండ్రకుకూడ రెండు రూపాయలు మొదలుకొని అయిదు రూపాయల వరకు జుర్మానా విధింపబడెను.

కన్నెమరా హోటలునందలి [illegible] మొదలియారునకు [illegible] పాళ్ల [illegible] కాఫీపొడి పొట్లములు విక్రయించినందున అయిదు రూపాయలు జుర్మానా విధింపబడెను.

నిజాము రాష్ట్ర కళావంతుల సంస్కరణ సంఘము

సికింద్రాబాదు

జాతీయ సంస్కరణము యీ రాష్ట్రమునందు మిక్కిలి మందగమనమున నున్నది. ఈ సంస్కరణమునందు [illegible] అమితోత్సాహము కున్నను కార్యము నెరవేర్చుటకు తగిన ప్రచారకుల సహాయము మిక్కిలి తక్కువగా నున్నదని వచించుటకు చింతించుచున్నాము. ఈ సంఘము సంస్కరణ [illegible] యీ కళావంతుల వలన [illegible] యిక్కట్టులు [illegible] యీ సంస్కరణమునకు అనుకరించిన సాంఘిక సోదరీలకు ఎన్నియో సదుపాయముల నొసగవలసియున్నది. స్త్రీలు తమ పతివ్రతత్వము వీడి, ఆధ్యాత్మికముగాని, యితర విధముల తమ జీవనము గడుపుకొనుటకు, తగిన శరణాలయము యీ రాష్ట్రమున లేకుండుట విచారకరము. బాలురకు విద్యాప్రాప్తికై సహాయము నొసగవలసి యున్నది. బాలికలకు వివాహ ప్రయత్నములు చేయవలసి యున్నది. ఇట్టి అవసరములకు ధనసహాయము ముఖ్యావసరము. ఇంతవరకు యీ సంఘము సంస్కరణమునకై ధన సహాయము నొసగిన యుదారభావులకు మా అభివందనము లర్పించుచున్నాము. ఈ సంఘము రాష్ట్రమంతటను ప్రచారము చేయుటకు సిద్ధపడి యున్నది. కొంతవరకు ఆదాయము తక్కువ. [illegible] పర్యాయము దీపావళి సందర్భమున మాత్రము విరాళములకై యాచించుచున్నది. [illegible] ధనసహాయము వలన, సాంఘిక విషయముల పత్రిక ప్రచురణమును, [illegible] ఇతర గ్రామములకు వెళ్లి ప్రచారము చేయుటకును వినియోగింపబడుచున్నది. ఇట్టి యీ విషయములకు యీ రాష్ట్రమున అన్ని ప్రాంతములనుండియు యుదారభావులు సహాయము నొసగి యీ అత్యావశ్యకమైన సంస్కరణసంఘమును పోషించెదరని వేడుచున్నాము.

నిజాము రాష్ట్ర కళావంతుల సంఘము సంస్కరణమునకు ౨౦-౧౦-౩౦ నుండి ౩౧-౩-౧౯౩౧ వరకు ధనసహాయము చేసిన యీ క్రిందివారికి మా అభివందనములు.

		రు. అ. పై
౧	శ్రీయుత ఆర్. కె. వాసుదేవ మొదలియారుగారు	౫-౦-౦
౨	,, యం. నరసింగరావుగారు	౫-౦-౦
౩	,, కె. [illegible] గారు	౫-౦-౦
౪	,, ఎ. శ్రీనివాస [illegible] మొదలియారు గారు ([illegible])	౧౦-౦-౦
౫	,, యస్. రామస్వామి అయ్యరు [illegible] గారు	౩-౦-౦
౬	,, సురవరము ప్రతాపరెడ్డిగారు	౩-౦-౦
౭	,, [illegible] గారు	౫-౦-౦
౮	,, [illegible] గారు	౧-౦-౦
౯	,, [illegible] గారు	౧-౦-౦
౧౦	,, ఎ. [illegible] గారు	[illegible]
౧౧	,, బి. వి. బాల్‌రెడ్డి అండ్ [illegible]	౪-౦-౦
౧౨	,, [illegible] అండ్ బ్రదర్స్	౨-౦-౦
౧౩	,, [illegible] గారు	౫-౦-౦
౧౪	,, [illegible] గారు	[illegible]
౧౫	,, [illegible] గారు	[illegible]
౧౬	,, [illegible] గారు	౩-౦-౦
౧౭	,, [illegible] గారు	[illegible]
౧౮	[illegible] గారు	౧-౦-౦
౧౯	[illegible] గారు	౫
౨౦	[illegible] గారు	[illegible]
౨౧	[illegible]	[illegible]
౨౨	[illegible] గారు	[illegible]
౨౩	[illegible]	[illegible]
	[illegible] గారు	౫-౦-౦
౨౪	[illegible]	[illegible]
౨౫	[illegible] గారు	[illegible]
౨౬	[illegible]	[illegible]
౨౭	[illegible] గారు	[illegible]
౨౮	[illegible]	[illegible]
౨౯	[illegible] గారు	[illegible]

ఇట్లు

[illegible]

త్రాగుడుమాన్పి బీదవారిని రక్షించుటెట్లు?

దేశములో శాంతియుతముగ ప్రబోధము గావించుటయే

కె. తాతాచార్యులవారి విచిత్రోపదేశ

ఒక పరిపాలనాంతరముకన్న తక్కువకాలములో త్రాగుడును రూపుమాపుటకు సాధ్యము కాదా? శాంతియుతమైన పికెటింగు దుష్కరమా?

సంధి సమయములో పికెటింగు చేయరాదని గాంధీమహాత్ముడు ఆజ్ఞాపించెనా?

మేనెల 3 వ తేది ఆదివారము నాడు సాయంత్రము సికింద్రాబాదు వెంకటరావు హాలునందు "త్రాగుడుమాన్పి బీదవారిని రక్షించుటెట్లు" అను విషయమును గూర్చి బహిరంగసభ జరిగెను. సభ్యులు మిర్ జాల్ హుసేన్ సా॥ అధ్యక్షత వహించిరి. హాలంతయు స్త్రీపురుషులచే నిండియుండెను. వీరిలో రా॥ బ॥ పాములవెంకట రెడ్డి, శేషరాజ సుందరియమ్మ, బూర్గుల రామకృష్ణరావు, శ్రీ తాతాచార్య స్వామి నారాయణానంద, మొహమ్మద్ ..., ... అంజయ్య గుప్త గారలు ముఖ్యులు.

అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసము నందు ప్రపంచమందంతటను అబ్కారీ పోరాటము జరుగుచున్నదనియు, భారతదేశము కూడ దీనిని చిక్కుకొని యున్నదనియు, మన యీ అబ్కారీ పోరాటము యొక్క విజయము మద్యపాన దురభ్యాసమును తొలగించుటలో గలదనియు, అందుకు ఈ దేశములో మద్యపాన నిషేధోద్యమము నందు స్త్రీపురుషులు త్యాగములొనరించి పాల్గొనవలెననియు, నిజాం రాష్ట్రీయులు మనము మన రాష్ట్రములో నట్లు చేయవలయుననియు, [illegible] దేశము రాజకీయ విషయములలో అభివృద్ధి చెందినదనియు కాని ఆర్థిక విషయములలో నట్టి అభివృద్ధి కలుగలేదనియు, ఈ లోపమును తొలగించుట ప్రభుత్వము యొక్కయు, ప్రజలయొక్కయు ధర్మమనియు, వార్తాపత్రికల ద్వారా ప్రచారము చేయవలయునని ప్రబోధించిరి.

అనంతరము నాటి ముఖ్యోపన్యాసకులగు శ్రీ తాతాచారి బి. ఎ. బి. ఎల్ గారు తమ యుపన్యాసము ఇంగ్లీషులో జరిపిరి. దాని సారాంశము దిగువ సంక్షేపపరచుచున్నది:— దినమంతయు కష్టించి పనిచేసిన పిమ్మట సారాయి త్రాగిన దేహకష్టము చేయువానికి మేలు కలుగుననియు అట్టి సారాయి దుకాణములను మూయించిన బీదలను వారికిగల స్వల్పసౌఖ్యము నుండి తొలగించినవారగుదుమనియు అనేకులు తలంచుచున్నారు. కాని ఇది అసత్యమైనదని నా యభిప్రాయము. భారతీయుల సగటు ఆదాయము చాల తక్కువగనున్నది. ఈ ఆదాయము నుండి సారాయి విక్రేతలును, వడ్డీవ్యాపారులును, గైకొనునది తీసివేసిన ఇంకను స్వల్పమే మిగులును. మద్యపానము వలన బీదవాని ఆదాయమంతయు ఖర్చగుటయేగాక అతని సంపాదనాశక్తి గూడ తగ్గిపోవును. దీనివలన దారిద్ర్యము, దారిద్ర్యమువలన వ్యాధులు దుఃఖము కష్టములు, సంభవించును. కనుక బీదలను ఈ దురభ్యాసము నుండి రక్షించుట ముఖ్యము. మద్యపాన దురభ్యాసము పూర్వకాలమునుండి వచ్చుచున్నది అయినను దీనిని రూపుమాపుటలో మనము సాఫల్యము బొందరాదు. మనము నెమ్మదిగా పనిచేయవలయును. మనము అన్ని తరగతులవారికి మద్యము త్రాగుట తప్పని బోధించవలయును. ఈపద్ధతినే మన పికెటర్లు అవలంబించవలయునని నేను కోరుచున్నాను. మద్యపాన విక్రేతలకు ఇది తగినవృత్తి కాదని ప్రబోధించవలయును. ఇట్లే క్రమముగ మద్యపాన విక్రయము తగ్గించుటకు నిబంధనలు చేయుటకు ప్రభుత్వమువారిని ప్రార్థించవలయును. దేశమంతటను ప్రచారకులు, ఉపన్యాసకులు పాటలు పాడుచు ప్రచారము చేయవలయును. ఒక ప్రభుత్వ పరిపాలనాంతరములో తక్కువకాలములో త్రాగుడును రూ-

సికింద్రాబాదులో నిప్పుడు ౧౦ మద్యపాన విక్రయశాలలు గలవు. సికింద్రాబాదులో ఏ దుకాణములవద్ద పికెటింగు చేయుటకు ప్రతిదినము ౩ పనులు ౨౦౦ మంది వాలంటీరులు ప్రతి పికెటరు నిత్యము పికెటింగు చేయవలెను. ఇంతియకాక సికింద్రాబాదు హైదరాబాదులనుండి వేరుగలేదు అచటకూడ పికెటింగు చేయవలసియే యుండును. కనుక ఈ కొద్దిమంది పికెటింగుకొరకు చాలరు. రెండవది మీరు కొన్ని గంటలే పికెటింగు చేయజాలుదురు కాని సర్వదా ఈ కొన్ని జరుగజాలదు. పికెటింగు జరిగినప్పుడు త్రాగుడు తగ్గిపోవును. అటుపిమ్మట మరల యథాస్థితిగానుండును. పికెటింగు చేయునప్పుడు మీరు త్రాగకూడదని నిరోధించుటేకాని బోధించజాలరు. శాంతియుతమైన పికెటింగు మేలైనదే కాని దానిని జరుపుట దుష్కరము. పికెటింగు శాంతియుతమైనదా లేదా తెలిసికొనుటకు మద్యవిక్రేతయొక్కయు, మద్యమును త్రాగువానియొక్కయు, అచట గుమిగూడు ప్రజలయొక్కయు, పోలీసువారియొక్కయు, పికెటరులయొక్కయు ప్రవర్తనము చూడవలసి యుండును. కనుక పికెటింగును అనవసరమని నేను తలపోయుచున్నాను. కాంగ్రెసుకాని గాంధీమహాత్ముడుకాని, ఒడంబడిక జరిగిన కాలములో పికెటింగు సాగించవలయునని కోరుటలేదు. కనుక నాయీ వాక్యములపై మీరు శ్రద్ధ వహించెదరని కోరుచున్నాను.

వీరి యుపన్యాసమును బూర్గుల రామకృష్ణారావుగారు ఆంధ్రీకరించిరి.

తర్వాత స్వామి నారాయణానంద గారిట్లుపన్యసించిరి:—

హిందూదేశము ప్రస్తుతము గొప్ప స్వాతంత్ర్య ధర్మయుద్ధమునందు గడంగియున్నది. అందులకు మనమెల్లరము సన్నద్ధులమై యుండవలెను. బ్రిటీషు ప్రభుత్వమువారు మన దేశమును, మనలను శాసనము చేయుటకు తలంచియున్నారు. మనము యీ సికింద్రాబాదులో చేయు పికెటింగు విషయములో చొద్దనారించలేము. మన స్వరాజ్యనిర్మాణము పికెటింగుపై నెక్కుడాధారపడి యున్నది. గాంధీ ఇర్విను ఒడంబడిక పికెటింగు గూర్చియే మిక్కిలి శ్రద్ధవహించి యున్నది. మద్యపాననిషేధము విదేశవస్త్ర బహిష్కార పికెటింగు ప్రభుత్వమువారు తమ సంధి షరతులలో అంగీకరించిరి. కావున నాయంటికులు ప్రస్తుతము సికింద్రాబాదు నందు పికెటింగు యథావిధిని జరపవలయుటయే ముఖ్యకర్తవ్యము అని ఉపన్యసించుచుండగ నెలవఫ్ఫత్తులవారు ఉపన్యాసకుని ఉపన్యాసవిధిగా నిరసించుచు ఉపన్యాసమును పూర్తికాకుండే అడ్డుచేయించిరి.

అటుపిమ్మట కాశీకృష్ణాచార్యులగారు (సాధక సిద్ధాంతానంద) గారుపన్యసించుచు ప్రభుత్వముతో విరోధముచేపట్టాడుట సమ్మతము గాదనియు న్యాయమైన శాంతియుతమైన పికెటింగు చేయుటయే ముఖ్యమనియు యితర రాష్ట్రములకంటె మన పరిస్థితులు చాల భేదముగా నున్నవనియు, ప్రభుత్వమువారి శాసనము ప్రకారము పికెటింగు చేయుటయే సమ్మతమనియు. శాసనోల్లంఘనము దేశమంతటను మానినప్పుడు మనము ప్రారంభించుట తగదనియు ప్రబోధించిరి.

అధ్యక్షులు తమ సంహారోపన్యాసమునందు ప్రస్తుతము యీ రాష్ట్రములో రాజకీయ విషయములు చర్చించకూడదనియు, హిందూ మహమ్మదీయుల సమష్టి విషయము వి-త్రము తగదనియు హిందువులు మహమ్మదీయులు మిక్కిలి సఖ్యముగా నున్నారనియు, నిజాము ప్రభుత్వమువారికి రాజకీయ విషయములలో యేమియు లోపము లేదనియు ప్రతి విషయమును, శాంతియుతముగాను, స్నేహభావముగాను ఆలోచించి ఆచరించుట అవసరమనియు, వందన సమర్పణ గావించిరి.

సమకాలీనాభిప్రాయము

జమాబంది

కరణముల సభ హిందూపురము తాలూకాలో జమాబందులను తొలగించవలసినదని ఒక తీర్మానము గావింపబడినది. ఈ జమాబందివలన అధికారులకు అలసట, ఉద్యోగులకు అష్టకష్టములు వినహా ఒక్క ప్రయోజనము లేదని పెద్ద అధికారుల అభిప్రాయమైయున్నది. కాని దానిని తొలగించుట కెవ్వరను పూనుకొనరు. ఈ ప్రభుత్వపద్ధతి ఒక వింతైనది. అధికారులందరును ఆపద్ధతికి దాసులేగాని స్వతంత్రాలోచన నెవ్వరు చేయరు. వినని దాని నాచరణకు తెచ్చుటకు తమకాలము నెమ్మదిగ గడచుకొని పెన్షన్‌లో నడుచుకొనువారే మరియుద్యోగులు కాని, ప్రజా శ్రేయము నిమిత్తము ఎట్టిస్వల్పమార్పునైన చేయ పూనుకొనరు. జమాబంది తత్వము గూడ ఇప్పుడు మారినది. కలెక్టరుగారు ఒక్క తాలూకా పట్టణమునందు కూర్చుండియే జమాబంది ముగించుచున్నారు. ఇంతేయు పూర్వము వలెగాక నిప్పుడు సంకల్ప శ్రద్ధమువలె మారిపోయినది, పెండ్లిలోని కాశీయాత్రవలె నిది యొక ఆచారమైనది. ఐనను దానివలన అవసరమౌ శ్రమ పోలేదు. కరణములు నెలరోజులు ప్రయాసపడి సన్నద్ధపడవలెను. ఒకవారము దినములు కరపంవలు గాటియుండవలెను. గవర్నరు ఉదకమండలము పోయినట్లు కలెక్టర్లు వేసవికాలములో తమ సిబ్బందులతో వేసవి విడిది మార్చుకొని నెలరోజులు జమాబందీ లెక్కలు నడపవలెను. ఇంతయు ప్రయాసతో కూడినదేగాని రయితుల కొక్కింతయు లాభకరమైనది గాదు. జమాబందిచెక్కు మెమోలో ఔను కాదు లేదు అను అంకెలు నింపుటకు ఈ మహోత్సవ మెందులకు? కరణముల సభలో తీర్మానించినట్లు తహశీల్దారు ఒక గుమాస్తాతో గ్రామములకు వెళ్లి ఏగ్రామము లెక్కలు నక్కడనే తనిఖీచేసి చెక్కు మెమో వ్రాయవచ్చును. కలెక్టరుగారు ఒకటి రెండు దినములు అర్జీలు వినుట చెక్కు మెమోలు ప్యాస్ చేయుట అను నంతయు నడుపవచ్చును. బీదకరణములు ఏటేట నీ జమాబంది దరగ నీచ్చుకోలేక కష్టపడుచున్నారు. అట్టిమార్పును కలిగించుటకు రెవెన్యూ కరణములును ఇంకను సభలు చేసి ఆందోళన చేయుదురని కోరుచున్నాము.

[శ్రీసాధన పత్రిక]

గోలకొండపత్రిక
ప్రజోత్పత్తి నామ సం॥ర వైశాఖ బ॥ ౮
బుధవారము

గ్రామోద్యోగుల కర్తవ్యము

మన దేశమున గ్రామోద్యోగుల స్థితి దుర్భరముగ నున్నది. వీరి కష్టములు దిన దిన ప్రవర్ధమానము నెచ్చుచున్నవే కాని తగ్గుటలేదు. వీరి యిబ్బందుల గూర్చి విచారించువారే లేరు. అధికారులు తమకు సర్వదా సహాయ పడవలసినదని వీరికి సూచించెదరు. తమకు జరుగు ఏర్పాటులకు లోపము కలుగకుండ చూచుకొనెదరు. కాని కాలస్థితులననుసరించి గ్రామోద్యోగులపై కష్టతరము వహించవలయునా లేదా యని అధికారులు విచారించుట లేదు. గ్రామాధికారులొక వైపు గ్రామ ప్రజల అవిశ్వాసమునకు గురియగుచున్నారు. రెండవ వైపు ప్రభుత్వాధికారుల సంతోషపెట్ట జాలకున్నారు. వీరు యేదో యొక పక్షము వహించక తమయుద్యోగమునకు భంగము కలిగించుకొనుచున్నారు. వీరు తమ కర్తవ్యములను మరచినట్లగపడుచున్నది. రైతు శ్రేయమును, గ్రామ సేవయును, వీరి హితములకు అధికార ప్రాబల్యమును జూపుట తమయుద్యోగ లక్షణమనియు నీ యుద్యోగుల నెప్పించుచున్నది తమ బాధ్యతయనియు, దలంచుచున్నట్లు దోచుచున్నది. అవిద్యయును, అహంభావమును, వీరి యధఃపతనమునకు కారణములని చెప్పిన తప్పుకానేరదు. నిజము విచారించిన రైతులకును, రాజులకును, మధ్యనున్న రాజప్రతినిధి గ్రామోద్యోగి. రైతుల కష్టసుఖములను ప్రభుత్వమున కెఱింగించి ప్రజా శ్రేయము నొనగూర్చుట గ్రామోద్యోగుల ధర్మమై యున్నది.

గ్రామాధికారులకు కలుగుచున్న యిబ్బందులను తొలగించుకొనుటకు గాను గ్రామాధికారుల సంఘములను స్థాపించుకొని గ్రామస్థుల క్షేమమునకై మనఃపూర్వకముగ పాటుపడుచు తమ చిక్కులను నివారించుకొనుటకు ప్రయత్నించవలయునని దేవరకొండలో జరిగిన ద్వితీయ ఆంధ్రమహాసభయందు తీర్మానము గావింపబడినది. అదిట్లు గలదు:—

"గ్రామాధికారులకు పటేలు పట్వారీలకు కలుగుచున్న యిబ్బందులకు ఈ మహాసభవారు విచారపడుచు తాలూకా కొకటి చొప్పున గ్రామాధికారుల సంఘముల స్థాపించుకొని గ్రామస్థుల క్షేమమునకై మనఃపూర్వకముగ పాటుపడుచు తమకు గల చిక్కులను నివారణచేసికొన ప్రయత్నించుటకు వారిని ఈ మహాసభవారు ప్రోత్సహించుచున్నారు"

దేవరకొండ మహాసభ జరిగి రెండు నెలలు గడచిపోయినను పటేలు పట్వారీలలో సంఘముల స్థాపించు యుద్దేశము కలిగినట్లు గానరాదు. దీనికి ఈ మధ్య వారికుండిన కార్యభారమే కారణము గావచ్చును. అందుచే ఒక తాలూకా వారొకచో లియుటకు వీలు గాకుండ వచ్చును. ఇప్పుడు జమాబందీ సమయము గ్రామాధికారులలో నొకరగు పట్వారీలు జమాబందీకై తాలూకా లేక డివిజన్ ప్రధాన స్థలమునకు తాలూకా లేక జిల్లాధికారులచే పిలిపింపబడుదురు. కనుక తాలూకా పట్వారీలు తమకర్తవ్యమును గూర్చియు, తమ అభివృద్ధిని గూర్చియు, ఆలోచించుకొనుటకు మంచి అవకాశముండగలదు. ఆంధ్ర మహాసభ ప్రోత్సాహమును కార్యరూపమునకు దెచ్చుటకిది మంచి సమయమని గ్రామాధికారులకు సూచించుచున్నాము.

జమాబంది

జమాబందీ యిబ్బందులు దరిద్రులగు నిజాం రాష్ట్రీయ పటేలు పట్వారీలకే గలవని తలంచుచుంటిమి. కాని మా సమకాలిక పత్రికయగు శ్రీ సాధన పత్రిక వెల్లడించిన అభిప్రాయమును బట్టిచూడ జమాబందీ జులుం బ్రిటిషాంధ్ర దేశమునందు కూడ కలదని యెరుగనగుచున్నది. జమాబందీ జరుగుసమయము మంచు వేసవికాలము. మన దేశమున అనేక తాలూకా ప్రధాన స్థలముల యందు తగిన నీటి వసతియు, భోజన వసతియు, లేదు. కొందరు జమాబంది అధికారులు తమ కనుకూలమగు ప్రదేశమునందు ముకాము చేయుదురు. ఆ ప్రదేశము పట్వారీలకును, అధికారులకు సర్బరాహి చేయు గ్రామసేవకులకును, సౌకర్యముగ నున్నదాయని జమాబంది అధికారులు విచారించుటలేదు. ఇతియగాక జమాబంది తేదీ నిర్ణయముజేసి దాని ప్రకారము ఆయా గ్రామముల పట్వారీలను పిలిపించి నిర్ణీత తేదీన జమాబందు చేసి వారిని పంపించుటలేదు. పట్వారీలందరు తాకీదునందు సూచించిన తేదీకి హాజరు కావలయును. ఆ తేదీ వరకు అధికారి అచటికి విచ్చేయకున్నను, పట్వారీలు అధికారికొరకై వేచియుండవలయును. వచ్చినను కూడ పట్వారీలు పనిపూర్తి చేసికొని పోవుటకు వారము రెండు వారములైనను పట్టును. అధికారు లెంత యాలస్యముగ జమాబందు జేసిన వారికంత మేలుగలదు. వారికి సర్కారీ భత్తాయేగాక గ్రామాధికారులు తమ అల్లునివలె తగు మర్యాదలు జరుపుచుందురు. అందువలన వారికి తమ ప్రధానస్థలమువీడి వచ్చిన యిబ్బంది యెంతమాత్రము నుండదు. పాపము! పట్వారీల స్థితి అట్లుకాదు. మన దేశమున రాజకీయ విషయములో నెన్నియో సంస్కరణములు జరిగినను, ఇంకను జరుగుచున్నను, ఈ జమాబంది పద్ధతిలో మార్పు గాకుండుటకు కారణమేమి? నిజముగ మాలుశాఖయొక్క ఉన్నతాధికారులకు జమాబందీ సందర్భమున పట్వారీలు పడుపాట్లు దెలియవా? లేక తెలిసియుకూడ గ్రహించుట లేదా? గ్రామాధికారులు తమ యిబ్బందులగూర్చి చెప్పుకొనుటకు ప్రయత్నించిన వినువారు లేరు. విన్నను లోపములను పరిహరించువారసలే లేరు. అయినను గ్రామాధికారులు తమ పురాకృత దోషమని తమ యిబ్బందుల సహించుకొనవలయునా? ఏ శాఖాధికారియైనను గ్రామాధికారులు అనన్యయ పరివర్తకులని దూషించునేకాని పారెందుకై ఇట్టి అక్రమ పద్ధతు లవలంబించుచున్నారో విచారించుటలేదు. ఇది సరియైన పద్ధతి గాదని మా అభిప్రాయము. ప్రభుత్వమువారు తమ యుద్యోగులందరిని సమానముగ జూడవలయును. ప్రతివ్యక్తికిని సాధ్యమైనంతవరకు సమానములగు నిబంధనలుండవలయును. జమాబందీపేర పట్వారీలను పీల్చి పిప్పిచేయు పద్ధతులు అధికారులు ఆచరణలో నుంచుట దేశశ్రేయమని చెప్పుటకు వీలులేదు. కనుక జమాబంది పద్ధతి పట్వారీలకును, రైతులకును, వీలుగా నుండునట్లు మార్పు గావించవలయుననియు, గ్రామాధికారుల యిబ్బందులను తొలగించవలయుననియు, మాలు శాఖా మంత్రులగు కర్నలు ట్రెంచ్ గారిని, ఏతత్ శాఖా కార్యదర్శులగు టాస్కరుగారిని, కోరుచున్నాము.

పుర పాలకసంఘ కర్తవ్యము

మన పురపాలక సంఘమువారు ప్రజల ఆరోగ్య విషయమున శ్రద్ధగైకొను చున్నప్పటికిని వారు వహించవలసిన కార్యము లనేకములున్నను జరుగుచున్నవి మాత్రము స్వల్పముగనేయున్నవి. పాలు ప్రజల ఆరోగ్యమునకును దేహదార్ఢ్యమునకెంత అవసరమో తెలిసియేయున్నది. అయినను నగరములో కల్తీపాలు అన్నిచోట్ల విక్రయించుచున్నను శ్రద్ధవహింప కుండుట శోచనీయము. పాల గూర్చి పురపాలక సంఘమువారు తగు కట్టుబాట్లు చేయవలసియున్నది. కల్తీ పాలు నగరములో విక్రయించ కుండునట్లు నిబంధనలు చేయవలసియున్నది. ఇటీవల ఇ. డియా ప్రభుత్వము వారి డెయిరీ ఎక్స్‌పర్ట్ చే నొక యుపన్యాసమును మా పురపాలకసంఘమువారు చేయించిరి. దానిలో బెంగుళూరు మున్నగు చోట్ల మంచిపాలను అందజేయు విషయమున చేయుబడుచున్న ప్రయత్నములు సినిమా మూలమున ప్రదర్శింపబడియుండెను. దానినిజూచిన హైదరాబాదువారలు మన నగరమున పాలు లభించు మంచి యేర్పాటులను పురపాలకసంఘమువారేమైన చేసెదరేమో యని యనుకొనిరి. కాని అట్టి ప్రయత్నమేదియు కానరాలేదు. మన నగరము హిందూదేశములో నాల్గవ పట్టణము. మూడవదగు చెన్న పట్టణములోని పురపాలక సంఘము జనుల కొరకు ఇట్టి విషయమునందు ఏమి చేయుచున్నదో తెలిసికొని గుణపాఠము నేర్చుకొనవలసియున్నది.



ఆంధ్రుల ఉన్నత పాఠశాలానిధి

౫ ౫ ౩౧ వరకు

వస్తానములు	మొత్తము
వెనుకటివి	౬౯౯౩_౩_౮
శ్రీయుత రజగోపాల రెడ్డిగారు బారిష్టరు	౧౦౦_౦_౦
డి. యజ్ఞ ముత్యాలగారు	౧౦౯_౦
వే రెడ్డి రామానుజరెడ్డిగారు } వెంగన్నగారిచేత }	౫౫_౧_౦
శేషిరెడ్డిగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.	౫౫_౦_౧
డాక్టరు పులిమామిడి రంగారెడ్డిగారు	౫౫_౧_౦
జె. హనుమంతరెడ్డిగారు	౨_౦_౦
మొత్తము	౫౧౩౩_౩_౬

వసూళ్లు	మొత్తము
వెనుకటివసూళ్లు	౪౯౦_౩_౮
శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు } బి. ఏ. బి. ఎల్. (రెండవ కిస్తు) }	౧౫_౦_౦
మొత్తము	౫౦౫_౩_౮

స్థానిక వార్తలు

కాలమాన నివేదిక

ఖుర్దాదు ౨౨ వ తేదీ గతవారము వాతావరణ [illegible] మేఘములచే అప్పుడప్పుడు [illegible] కరీంనగరు మహబూబునగరు జిల్లాలలోని కొన్ని భాగములలో కొద్దిగ వర్షము కురిసి [illegible]

ఔరంగాబాదు, బీడు, బీదరు, వరంగల్లు, [illegible] జిల్లాలలో [illegible] కరీంనగరు జిల్లాలలోని కొన్ని భాగములయందు [illegible] నల్లగొండ జిల్లాలలో ఇంకను కలదు.

[illegible]

కాంగ్రెసుకమిటి ఎన్నికలు

[illegible] కాంగ్రెసు కమిటీయొక్క [illegible] హైదరాబాదు [illegible] ఎన్నికలు [illegible]

రామచంద్రరావు [illegible] కార్యదర్శి
హైదరాబాదు కాంగ్రెసు కమిటీ

నాయిబ్రాహ్మణ నాయకుల ఆగమనము

అఖిల భారత నాయిబ్రాహ్మణ మహాసభ కార్యదర్శులును నాయీబ్రాహ్మణ [illegible] హైదరాబాదునకు విచ్చేసిరి [illegible] వరంగల్లులో [illegible] హైదరాబాదు [illegible]

వలంటీయరులకు శిక్ష

సికింద్రాబాదు [illegible] పోలీసువారు [illegible] వలంటీయరులను అరెస్టు చేసియుండిరి. [illegible] మాజిస్ట్రేటు [illegible]

ఇట్లు [illegible] ఎం. ఎ. ఎల్. బి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనములు

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవనములు అడిక్మెట్టునందు గాక సుల్తాను షాహీలో నిర్మింపబడునని వదంతి బయలుదేరెను. ఇది నిజముకాదు. ఈ అభిప్రాయము సుపరిచితమగు [illegible] కర్నలు [illegible] గారొసగి యుండిరి. కాని దీనికెట్టి ప్రాముఖ్యత నొసగబడలేదు.

ముఠాఫాదరఖాస్తుల నజరుసానీ

విద్యాశాఖాధ్యక్షుల ముఠాసిలా ననుసరించి ప్రభుత్వ [illegible] ..తీర్పుగూర్చి తెలిసిన పిమ్మట ౩౦ దినములలో [illegible] పునఃపరిశీలనము [నజరుసానీ] కై నిర్ణయింపబడు చున్నది.” అని ఆజ్ఞ గావించిరి.

రెసిడెన్సీ బజారుల కమిటీ సభ్యులు

రాజా బహద్దరు [illegible] లాలు [illegible] చందు [illegible] గారు, డి. బి. ఎస్. [illegible] అయ్యంగారు, ఖాన్ బహద్దరు [illegible] గారలు మరియొక సంవత్సరము కొరకు సభ్యులుగ నియమింపబడిరి.

సికింద్రాబాదుపోలీసు సుపరింటెండెంటు

[illegible]

రైల్వేఆలోచన సంఘము

[illegible] సికింద్రాబాదు [illegible]

యువరాజులు

[illegible]

మహారాష్ట్ర సాహిత్య సమ్మేళనము

[illegible] మహారాష్ట్ర సాహిత్య పరిషత్తు సమ్మేళన [illegible]

[illegible]

నిర్మానుకౌశా కాన్ఫరెన్సు

[illegible] యూరోపు [illegible] బయలుదేరిరి

బసాలత్జంగుగారి ఉద్యాగము

[illegible]

(ఎచ్. ఎల్. స్పెషల్ సర్వీసు)

చెన్నరాష్ట్ర యాదవ మహాసభ

చెన్నరాష్ట్ర యాదవ మహాసభ [తిరువాన్నూరు సమావేశము] ఆరవ సమావేశము మే నెల ౧౩ తేది [illegible] మదరాసు అడ్వొకేటులగు ఎస్. కె. [illegible] బి. ఎ. బి. ఎల్. [యాదవర్] గారి అధ్యక్షత [illegible] జరుగును. ఎస్. [illegible] కార్యదర్శి ఎం. ఎ. బి. ఎల్. (యాదవర్)

వివిధవార్తలు

బ్రిటిషు వ్యాపారము

భారతదేశమున వ్యాపారమును జరుపవలసినచో ఇతర దేశములతో పాటు భారతదేశముతో గూడ ఒడంబడికను చేసికొనక తప్పదని [illegible] గార్డియను పత్రిక వ్రాయుచున్నది.

బోర్సదు భూమి శిస్తు

మహాత్ముని కార్యదర్శి మహాదేవ దేశాయిగారు ప్రతిదినము కలక్టరుతో సంప్రతించిన ఫలితముగ ౩౦ గ్రామముల [illegible] శిస్తును [illegible] చెల్లించవలెనని [illegible] నోటీసులు ఉపసంహరించుకొనబడెను. [illegible] దేశాయిగారు [illegible] గ్రామములలో [illegible] చేయుచున్నారు.

మహాత్ముని సందేశము

[illegible] కాంగ్రెసు [illegible] సందేశము [illegible] సంధి సమయము బహిష్కారము [illegible] ఇండియాలో [illegible] విదేశ వస్త్రములు [illegible] ఖద్దరు [illegible] కాంగ్రెసు సభ్యులు [illegible]

“ఒకదినములో ప్రభుత్వము స్తంభించును”

[illegible] కాంగ్రెసు [illegible] గాంధీగారు [illegible]

మిస్ మేయోగారి నూతన గ్రంథము

మిస్ మేయోగారు [illegible] వివాహముల [illegible] భారత ప్రభుత్వమువారి [illegible]

ఇర్విను ప్రభువుకు స్వాగతము

రాజప్రతినిధియగు ఇర్విను ప్రభువు మే నెల ౨౨ వ తేదిన స్వదేశమునకు జేరిరి. వీరికి లండను నగరమున మంత్రివర్గ సభ్యులును, ఇతర [illegible] ఘనమగు స్వాగత మొసగిరి. ఇర్విను ప్రభువు నైటు ఆఫు గార్టరుగ నొసగబడెను. మే నెల

స్వదేశ సంస్థానములు

మైసూరు

కర్ణాటక వ్యాయామ మండలి స్థాపనము
కె. టి భాష్యంగారి ప్రబోధము

మైసూరు పురపాలక సంఘము వేణుగుప్తగారికి సన్మాన పత్ర మొసగును.

కర్ణాటక వ్యాయామ మండలి

ఏప్రిలు ౩౦ తేదీ మైసూరునందు బెంగళూరు అడ్వొకేటుగారగు కె. టి భాష్యంగారు కర్ణాటక వ్యాయామ మండలిని తెరచిరి ఈ సందర్భమున ప్రసంగించుచు వేలకొలది యువతీ యువకులు మాతృదేశ సేవ చేయుటకు వాంఛించుచున్నారనియు, అట్టివారికి తగిన శిక్షణ యవసరమనియు, అట్టి సంస్థలవలన వారికి శిక్షణ యొసగుట కుపయోగకరమనియు, ఇవి శిక్షణాలయములై యువతీ యువకులకు దేశమునందు స్వాతంత్ర్య బీజములను నాటువలయుననియు స్వరాజ్య సందేశమును దేశమునందలి మారుమూలలకు గొంపోవలయుననియు సాంఘిక సమస్యల పోరాటములో దేశీయులలో భ్రాతృభావము పెంపొందింపవలయుననియు, త్రాగుడు నరభ్యాసమును విదేశవస్త్ర విక్రయమును రూపుమాపవలయుననియు, రైతుల పైగల పన్నుల భారము తగ్గింపజేయుటకై ప్రయత్నింపవలయుననియు, [illegible] ప్రబోధించిరి [illegible] వర్తకులను [illegible] జాతీయసేవకు [illegible] నిలిచిరి, [illegible] వారికి [illegible] కోరిరి.

నాటిసాయంత్రము రత్నావళి థియేటరునందు ప్రారంభోత్సవము జరిగెను. అడ్వొకేటుగారగు కె. శేషాద్రిగారు అధ్యక్షత వహించిరి. కార్యదర్శి రామచంద్రరావుగారు వ్యాయామ మండలియొక్క యుద్దేశములను వివరించుచు, ఈ సంస్థ రాజకీయ విషయములతో సంబంధము లేదనియు, మాఖ్యముగ యువకులలో దేహబలము కలిగించుటయే దీని యుద్దేశమనియు, తెలిపిరి ఈ మండలి అధ్యక్షులగు రామచంద్రనాయకుగారు దేహపరిశ్రమ [illegible] గూర్చి నుడువుచు యువకుల [illegible] కోరిరి, ఎ. కె. మాధవరావుగారు ప్రస్తుత విద్యావిధానమునందు పరీక్షలవలన యువకుల ఆయుఃశ్రీ [illegible] వివరించిరి. చివరకు కె. టి భాష్యంగారు ప్రసంగించుచు భారతీయులలో దేహబలము నశించుచున్నదనియు, [illegible] నశించుచున్నారనియు, దేహబలము, ఆరోగ్యము, కలిగియున్ననే సంతోషముండుననియు. చెప్పిరి [illegible] నిరాడంబర జీవితము గడపవలయుననియు. హిందీ భాష, [illegible] నేర్వవలయుననియు, నుడివిరి. భారతదేశముయొక్క శక్తి గ్రామములందే యున్నదనియు [illegible] చెప్పి తమ యుపన్యాసమును ముగించిరి. అధ్యక్షుల [illegible] వాక్యములతో సభ ముగిసెను.

దివాను గారు

దివానులగు సర్ మిర్జా ఇస్మాయిల్ గారి ఉద్యోగ కాలపరిమితి ఏప్రిల్ నెల ౩౦ తేదీవరకు పూర్తి యయ్యెను. కాని ౧౯౩౭ సం॥ [illegible] కాలపరిమితి పొడిగింపబడెనని తెలియుచున్నది

మైసూరు పురపాలక సంఘము

ఏప్రిలు ౨౭ తేదీన మైసూరు పురపాలకసంఘ సాధారణ సమావేశము జరిగెను ఇందు మైసూరు [illegible] కార్యాలయమునకు రు ౨౦౦ లు అంగీకరింపబడినవి. ఈ [illegible] వారీ యొక్క ప్రతినిధిగా డాక్టరు మిస్ సి విశ్వనాథస్వామిని సోదరి ఇ. టాంకిన్సన్ గారు నియమింపబడిరి మే నెల ౬ వ తేదీన కె. ఎం, వేణుగుప్త గారు వచ్చినప్పుడు పురపాలకసంఘ పక్షమున సన్మానపత్ర మొసగుటకు ఏకగ్రీవముగ తీర్మానింపబడినది ఇందుకుగాను రు ౧౦౦ లు అంగీకరింపబడెను ఈ సంఘ సమావేశములు ఉదయమునకు బదులు సాయంత్రము జరుపుటకు నిర్ణయింపబడెను.

తక్లీ పోటీ

బెంగుళూరు కంటోన్మెంటునందు యువజన తక్లీ సంఘ పక్షమున తక్లీపై నూలుదీయు పోటీ జరిగెను పెక్కుమంది ఇందు పాల్గొనిరి, అఖిల భారత చరఖా సంఘ ప్రతినిధులగు సంపత్గిరిరావు శ్రీనివాసరావు గారలు నూలును పరీక్షించిరి బహుమాన ప్రదానోత్సవము ఏప్రిలు ౨౮ వ తేదీన జరిగెను. ఈ సందర్భమున అధ్యక్షత వహించిన వేంకటరామయ్యగారు ఎల్లరు నూలు దీయవలయునని యు, తరుచుగ ఇట్టి పోటీలు జరుగవలయుననియు సూచించిరి. అనంతరము ఈపోటీలో విజయమునొందిన మువ్వురిలో నొకరికి రాట్నమును, ఇద్దరికి వెండి తక్లీలను, నొకరికి తక్లీ, ఏకులు ప్రేక్షకుల కుచితముగ నివ్వబడెను.

ప్రజా ప్రతినిధుల సభ

ప్రజాప్రతినిధుల సభయొక్క ఆయవ్యయపట్టిక చర్చ సమావేశము జూను నెల ౧ తేదీన మైసూరు పట్టణములో ప్రారంభమగును

తిరువాన్కూరు

చేపల పట్టువారి సహకార మహాసభ

వైక్కోమునందు వలవారి (చేపలపట్టువారు) సహకార మహాసభ పండిత కె పి కరుప్పన్ గారి యాజమాన్యము జరిగెను. ఇందు పెక్కుమంది వల సహకారులును సహకార శాఖోద్యోగులను పాల్గొనిరి అధ్యక్షులు ప్రారంభోపన్యాసమునందు చేపల పట్టువారి పూర్వవృత్తాంతమును తెలిపి [illegible] కోరిరి. అట్టివారికి [illegible] ప్రస్తుతము [illegible] యున్నారనియు. కాని వారికి సహకారోద్యమము వలన అభివృద్ధి జెందగలదనియు, సహకార సంఘము లెట్లు పనిచేయవలయునో సూచి [illegible]

ఆనంతరము సహకార సంఘముల రిజిస్ట్రారుగారు [illegible] గారి సహకారోద్యమ వ్యాప్తి గూర్చియు ప్రసంగించిరి తిరువాన్కూరు సంస్థానమున ౮౩ సహకార సంఘములు గలవనియు వీని [illegible] ౩౩౮ లనియు, రు ౨౦-౨౫ లాభము వచ్చెననియు, ఈ సంస్థానమందలి సహకార సంఘములు ఎ. బి సి డి ఇ ఎఫ్ అను ఆరు తరగతులలో విభజింపబడెననియు, ప్రస్తుతము ఎ తరగతియందొక సంఘమైనను లేదనియు, తెలిపిరి [illegible] తీర్మానములు గావింపబడినపిమ్మట సభ ముగిసెను

గ్రంథ విమర్శనము

ప్రపంచ వినోదకథలు:—గ్రంథకర్త బి టి. నరసింహాచార్యులుగారు ప్రకాశకులు వాసన్ పుస్తకశాల యజమానులు, ౨౮౭ టంకశాలవీధి, మద్రాసు, క్రౌన్ ౧౨౦ పేజీలు, వెల రు ౧ మాత్రమే.

ఇందు ౧౧ కథలు గలవు. శైలి గ్రాంథ్యము. చదువుటకు బాగుండిన కథలన్నియు నీతిబోధకములైనవి ప్రస్తుతము నాగరికతా ప్రపంచమున మనుజులెట్లు దురభ్యాసములకు [illegible] [illegible] పిచ్చి నమ్మకములచే నెట్లు పీడింపబడు చున్నారో రెండవ కథయగు „బోళ్ళవత్తి పిచ్చి" తెలుపుచున్నది. త్రాగుడు వలనగలుగు కష్టములు, „పందుపుంటి" [illegible] [illegible] అను కథవలన తెలియవచ్చును. ఇదే విధముగ, పెక్కుచోట్ల [illegible] జరిగినది.

హైదరాబాదు వీధిబడి [illegible]

హైదరాబాదులో యీ పాఠశాలలు మిగుల ప్రసిద్ధి [illegible] (౧) సీతారామాంజనేయబడి. దీని ఉపాధ్యాయులు [illegible] గారు (౨) ఆంధ్ర కాచిగూడ పాఠశాల దీని ఉపాధ్యాయులు లాల్ మహ్ గారు (౩) శ్రీ హనుమాన్ [illegible] పాఠశాల దీని ఉపాధ్యాయులు నారాయణగారు (౪) ఆంధ్ర బాలబాలికా పాఠశాల దీని ఉపాధ్యాయులు [illegible] గారు (౫) ఆంధ్ర [illegible] పాఠశాల దీని ఉపాధ్యాయులు నరసింహరావుగారు (౬) ఆంధ్రబాలికా పాఠశాల ప్రస్తుతము దీని ఉపాధ్యాయురాలుగా [illegible] గా నున్నారు.

౧ సీతారామాంజనేయబడి

దీని ఉపాధ్యాయులగు కృష్ణయ్య గారు [illegible] వారితో సమానముగా పిల్లల విషయమున ప్రయాసపడుచున్నారు ఈ వీధిబడికి సామీప్యమున శ్రీ వి నరసింహారావుగారి గృహముండుటవలన యీ వీధిబడి అభివృద్ధిని పొందుచున్నది. ఈ బడిలోనిపిల్లలు మాత్రము చదివిన పద్యములను వీథులలో కూడ [illegible] గ్రహించియున్నట్లుగా నేను మాచినాను [illegible] ప్రయోజనము, లెక్కలు నోటి లెక్కలందు యీ పిల్లలు తర్ఫీదగుచున్నారు ఈ ఉపాధ్యాయుడు మరియు హిందీ, యింగ్లీషు, తెలుగు భాషలను నేర్పుచున్నాడు గాని సులభ [illegible] ఇంకా క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టి మంచి బడి యుపకరణ [illegible] స్థితికి తెచ్చుటకు వీలున్నది.

౨. ఆంధ్ర కాచిగూడ పాఠశాల

ఈ బడిలో మొత్తం ౧౨ [మంది] బాలురు గలరు ౧౨ బాలురకు ఒకే ఉపాధ్యాయుడు నల్లబల్ల గల [illegible] లెక్కల అభ్యాసములో నున్నారు ఇందులో [illegible] పెద్ది, జాగ్రఫీ, హిస్టరీ యీ బడిలో నేర్పబడవు [illegible] ఈ బడిలోకూడా ప్రవేశపెట్టవలసిన విషయములనేకములు గలవు.

౩. శ్రీ హనుమాన్ గబాలమ్మ పాఠశాల

ఈబడి [illegible] మొత్తం ౮౦ బాలురకలరు [illegible] ఉపాధ్యాయులు [illegible] వారి యభ్యాసములలో [illegible] నోటి లెక్కలు, జాగ్రఫీ, [illegible] మొదలగు [illegible] తెలుసు [illegible] పద్యములను యీ బాలు[illegible] గ్రహించలేదు

౪ ఆంధ్ర బాలబాలికా పాఠశాల

మొత్తం ౪౦ బాలురు, బాలికలున్న గలరు బడి [illegible] నాగరికత జెందినట్లున్నను పిల్లలు [illegible] జ్ఞానముచే మాడుకొన్నవారు కారు. చదివినది, చెప్పినది గ్రహించు యొక్క ప్రయోజనము తెలియదు భూగోళము మొదలగు [illegible] లేవు [illegible] పిల్లల దేహారోగ్య [illegible] కనబడలేదు. ఇందులో తెలివిగల పిల్లలున్నారుగాని అభివృద్ధి [illegible] పద్ధతులు యీ పాఠశాలలో నెలకొల్పిన త్వరగా అభివృద్ధి గాంచుననుటకు సందేహము లేదు

౫, ఆంధ్ర బాలబాలికా పాఠశాల

ఇందులో మొత్తం ౪౦ మంది బాల, బాలికలు గలరు ఉపాధ్యాయుడు ఉత్సాహముతో పనిచేయుటకు [illegible] [illegible] బాలరెడ్డిగారు [illegible] అంకములు నేర్పు [illegible] ప్రవేశపెట్టు విషయములను [illegible] యున్నది ఎక్కములు, నల్లబల్ల, పద్యములు, భూగోళము [illegible] ఉపయోగించుట లేదు ఉపాధ్యాయుడు [illegible] రావుగారు

౬. ఆంధ్రబాలికాపాఠశాల

దీని ఉపాధ్యాయురాలు [illegible] గారు [illegible] దీనిలోపాటు తెలియదు. గాని కొందరు బాలికలు శారదా రావుగారి పాఠశాలలో విద్యనభ్యసించు [illegible] [illegible] దని

మొత్తము మీద వచ్చు ఈ బడులలో మంచి పద్ధతులు మరియు ఉపకరణములు ప్రవేశపెట్టుట చాలా యవసరము [illegible] [illegible] హనుమంతరావుగారు శ్రీ వి నరసింహులుగారు [illegible] [illegible] ఉపాధ్యాయులలో [illegible] [illegible] [illegible] [illegible]

గ్రంథాలయోద్యమము

సత్యమూర్తిగారి ఉపన్యాసము

ఏప్రిలు ౩౦ తేదిన ఎస్. సత్యమూర్తిగారు నెల్లూరు పౌరులకడ "ప్రస్తుత గ్రంథాలయోద్యమము" గూర్చి యుపన్యసించిరి. వారి యుపన్యాసము నుండి ముఖ్య భాగములు దిగువ ముద్రితములు —

"గ్రామవాసులకు విద్య గఱపుటకు గ్రంథాలయోద్యమమే బలవత్తరమైన మార్గము. ప్రజలకుగల కష్టము లన్నిటిలో ముఖ్యమైనది విద్యయనియే నా యభిప్రాయము.

భారత దేశమున గ్రంథాలయోద్యమము మెల్లమెల్లగా కష్టముల నెదుర్కొనవలసి యున్నది. ఒకటి దేశముయొక్క దైన్యము. జన సామాన్యమునకు విద్యలేకుండుట రెండవది అనేక భాషలుండుట.

భారతదేశమున గ్రంథాలయోద్యమము వలన లాభము కలుగవలయునన్న సంచార గ్రంథాలయము లుండుటవసరము. పుస్తకములను బండ్లలోనుంచి ఊరూరికి బంపవలయును. ఈ కార్యమునకై ఉత్సాహవంతులును, యోగ్యులును, నగు కార్యాధికారి నుండవలయును. కొన్ని దేశములలో ప్రదర్శనములుగల రైలుబండ్లు నడుపబడుచున్నవి. ఈ గ్రంథాలయముల వలన కేవలము పుస్తకములను చదువనేర్పుటయే గాక ప్రస్తుత విజ్ఞానము ప్రజలలో కలుగవలయును.

ప్రజలు విద్యలేనివారైనను వారు విజ్ఞానమును పొందవలసి యున్నారు. వారిలో కొద్దిగ మెలకువ కలిగించుటయే అవసరమై యున్నది. కనుక ప్రభుత్వమువారును, లోకలు బోర్డువారును, దాతలును గ్రంథాలయములను స్థాపించుటయేగాక స్థిరమగు పద్ధతులపై గ్రంథాలయములను నడుపుటకై కార్యాధికారుల నియమించవలయును.

ఇంతియుగాక దేశభాషలలో ఆధునిక విషయములపై తగిన గ్రంథములు లేకుండుట గ్రంథాలయోద్యమము వ్యాపించుట [illegible] యున్నది. ప్రజలలో గ్రంథ పఠనాభిలాష హెచ్చుగనున్నట్లు గన్పట్టుచున్నది. ఇట్టి కోరిక యుండినను ఎన్నియో గ్రంథములు [illegible] దీనికి కారణము [illegible] గ్రంథ పఠనాభ్యాసము లేకుండుటయని [illegible] సంఖ్యాకలు విద్యాభ్యాసము ముగించిన [illegible] గ్రంథ పఠనము మానుకొనుచున్నారు. ఇందుకు ప్రజా గ్రంథాలయములు లేకుండుట కూడ మరియొక కారణమని చెప్పవచ్చును.

గ్రంథాలయములు స్వరాజ్య సంపాదనమునకు [illegible] తోడ్పడగలవు.

పత్రికల పలుకుబడి

జె. ఎం. సేనగుప్తగారి యుపన్యాసము

వంగరాష్ట్ర నాయకులగు జే. ఎం. సేనగుప్తగారు మేనెల ౨వ తేదిన మద్రాసు నగరమునకు చేరిరి. సెంట్రలు స్టేషనునందు వారిరాకకై నిరీక్షించుచు వేలకొలది ప్రజలు గుమిగూడి యుండిరి. ప్రకాశం పంతులుగారును, మరి కొందఱును నాయకులును వీరికి స్వాగత మొసగిరి. సేనగుప్తగారిని కారులో కూర్చుండ బెట్టుకొని ఉత్సవముతో గొంపోయిరి. నాలుగు గంటలకు జరిగిన పాటర్సు గోడునందలి గోవింద దాసునగరమున నూతన "స్వరాజ్య" భవనము యొక్క శంకుస్థాపనము గావించిరి. అనంతరము ప్రకాశం పంతులుగారు సేనగుప్తగారి నాహ్వానించుచు వ్రాసి గావించుచున్న నివేదనమున నేకై చెన్నపురవాసుల పక్షమున వారికి నమస్కృతు లర్పించిరి. ఆంధ్రకాంగ్రెసు సంఘము తరపున అధ్యక్షులగు వి. ఎల్. శాస్త్రిగారు సన్మాన పత్రమును సమర్పించిరి. వీనికి కృతజ్ఞత దెలుపుచు పత్రికల ప్రయోజనముగూర్చి ఇట్లు వాక్రుచ్చిరి —

ఏదేశమునగాని మంచికైనను చెడుకైనను ఉపయోగింపబడు ప్రధాన సాధనములు మూడుగలవు. పత్రికలు, ఉపన్యాసములు, నాటకరంగము. ఒకప్పుడు భారతదేశమునందే పత్రిక గాని భారత జాతీయ మహాసభకు ప్రతికూలముగ వ్రాయుటకు సాహసింపజాలని దినము లొకప్పుడుండెడివి. కాని దుర్దినము లిప్పుడు సంప్రాప్తమైనవి.

ప్రస్తుతము భారత వర్షమునందుండు పత్రికలనేకములు ధనాధికులచే నిర్వహింపబడుచు ప్రభుత్వమువారి అధికార నిర్వాహకుల పోషణలోనై యున్నవి. కాని దురదృష్టవశమున ఏ పత్రికలు జాతీయోద్యమమునకు తోడ్పడుచుండుట లేదు. కావున స్వరాజ్య పత్రిక వంటి పత్రికలు తమశక్తిని సక్రమ మార్గమున వినియోగింపవలసిన యవసర మెంతేనిగలదు. ప్రస్తుత కాలమున జన సామాన్యము పల్లెటూరి ప్రజలు తమ స్వంత పత్రికలు స్థాపించుకొనవలసిన యవసరము జనించినది.

పత్రికల పలుకుబడిని దేశ హితమునకు గాని దేశానర్థమునకు గాని వినియోగింప సాధ్యమగును. కాంగ్రెసును జాతీయోద్యమమును బలపరచు పత్రికల మనుగడ [illegible] భావమె ఉండునని దేశమునుగలదు. స్వరాజ్య పత్రిక కాంగ్రెసును బలపరచుచు అట్టి విషయములుగూడ నిగతరమై [illegible] నిర్వహింపబడగలదని రుజువుచేయునని నమ్ముచున్నాను. [illegible] కాంగ్రెసును బలపరచు పత్రికల [illegible] వాని [illegible] తృప్తికరముగనే యున్నది. విదేశీయుల ప్రకటనలను విదేశీయుల తోడ్పాటును స్వీకరించ [illegible] కాని [illegible] ప్రయోజనమే. ఎప్పటికైనను అట్టి పత్రికలు [illegible]

"సంకెళ్లను త్రెంచుకొని స్వాతంత్ర్యమును బడయుడు"

శ్రీమతి సరళాదేవిగారు
స్త్రీలకు చేసిన హితోపదేశము

అఖిల వంగరాష్ట్రీయ మహిళాసభ మేనెల ౧ తేది మధ్యాహ్నమున టౌనుహాలులో సరళాదేవి ఛాదురాణీగారి యధ్యక్షతను సమావేశమయ్యెను. వంగ రాష్ట్రమునందలి అన్ని జిల్లాలనుండియు చాల మంది ప్రతినిధులు వచ్చియుండిరి.

శ్రీమతి రామదేవిగారి నాయకత్వమున సుశ్రావ్యముగ గానము చేయబడిన జాతీయగీతముతో సభా కార్యక్రమము ప్రారంభమయ్యెను. అనంతరము శ్రీమతి మోహినీదేవిగారు ప్రతినిధుల నాహ్వానించుచు సమయోచితమగు చిన్న యుపన్యాసమును గావించెను.

అధ్యక్షోపన్యాసము

కృత్రిమముగా తమ పాదములకు తగిలింపబడిన సంకెళ్ళను వదలించుకొని భగవత్ప్రసాదితము [illegible] హక్కులను బడయవలసినదని స్త్రీసమాజము నుద్బోధించుచు అధ్యక్షురాలగు సరళాదేవి చౌదురాణీగారు [illegible] గావించిరి. ప్రతివిషయమునందు స్త్రీలును పురుషులును ఒకరికొకరు అవసరమైనవారయినప్పటికి పురుషులు స్త్రీలకు సహాయముచేయక వారి స్వాతంత్ర్యమునుభంగ మొనర్చిరని ఆమె చెప్పెను. స్త్రీల యభిప్రాయములను పురుషు లెన్నటికిని గ్రహింపజాలరని ఆమె యనెను.

అధ్యక్షోపన్యాసమునందంతట పురుషుల దుష్కార్యములు తీవ్రముగా ఖండింపబడినవి. మహిళా సమస్యలను [illegible] నెహ్రూగారు సరిగా పరిష్కారము చేయజాలనందుకు అమె తప్పుబట్టుచు కాంగ్రెసుసభ [illegible] పరిమిత [illegible] నిర్ణయమును తెలుపుచున్నది. [illegible] భారత రాజ్యాంగమున స్త్రీల హక్కులు నిర్వచింపవలెనని అమె కోరుచున్నది.

తీర్మానములు

రెండవ రోజు తీర్మానములు చర్చించబడెను. [illegible] నిబంధనలు [illegible] పంజాబు, బెంగాలు, ఖైదీల [illegible] వలయుననియు, పురుషులకును స్త్రీలకును సమానముగ [illegible] యుండవలెననియు, గ్రామములలో పనిజేయుటకు దేశసేవకులు [illegible] వలయునని [illegible] తీర్మానములు [illegible] ఆమోదింపబడెను. అస్పృశ్యతా నివారణము, అంతర్వర్ణ, అంతర్జాతీయ వివాహముల తీర్మానముపై తీవ్రమైన చర్చజరిగెను. [illegible] యువతులును దీనినామోదించిరి [illegible] గ్రామములలోనుండువారును వయోవృద్ధులును దీనికి వ్యతిరేకులుగనుండిరి. మరియొక తీర్మానమునందు సత్యాగ్రహము [illegible] స్త్రీలను అభినందించిరి. ఢిల్లీ ఒడంబడికయు, సమిష్టి నియోజకవర్గములును ఆమోదింపబడె

"ఝండా ఊంచారహే హమారా"

అది పతాకోత్సవ దినము. జాతీయ పతాకా మతల్లి కంకిత మైన దినమది.

భారత జాతి యీనాడు దానికి సభక్తిక ప్రణామాళి వందనముల ధ్వనించు చున్నది. జాతీయ పతాక జాతిమైక్యమునకు చిహ్నము. అది జాతీయ వాంఛా స్వరూపము. అది భారతజాతి ఆశాతార.

పట్టు ముడి గుడ్డ, ఎఱుపు, ఆకుపచ్చ, తెలుపు రంగులు, పోటాపోటీగా నొకటి కనపడీ కనపడనట్లు నేయబడినది. దుర్బల హస్తములతో బ్రతిష్ఠింప బడినది.— ఇదే కాదు దాని స్వరూపము.

అది జాతీయ ప్రతిజ్ఞ. జాతీయ సింహనాద స్వరూప మది. అభినవ భారత స్వాతంత్ర్య ప్రతిజ్ఞ, యందుండే యుద్ఘోషింప బడుచున్నది. భారత జాతిని దాస్యమున నుంచిన మహాశక్తిని బడలు పడ జేయు సింహనాద మందుండి ఏతెంచు చున్నది. అది యొక నిగర్జనము అది యొకయుద్ఘోషము సామ్రాజ్యము నది నిర్ఘ్రణముకావించుచున్నది. భారతదేశము స్వతంత్రమను సుద్ఘోష మందుండి బహిర్గతమగుచున్నది.

జాతీయ పతాక యాధికారమును ధిక్కరించినది. లాఠీ ప్రహారముల నెదుర్కొనినది. తుపాకి గుండ్ల కెదురు నడచినది.

మన బాలకులు దానిపై గాంచిరి. మ్యాజిస్ట్రేటులు దానిని నిషేధించిరి. కోపోద్రిక్తులైన సార్జంటులు దానిని భక్తహస్తముల నుండి యూడబెరికి, చించి, నేలను బెట్టి తొక్కి, కసి తీర్చుకొన జూచిరి. ఇన్ని యుగవాట్లలో, ఇన్ని సంకటములలో నది జయ విభూషితమై వెలువడినది.

పర్వతాగ్రము నందున్న కుటీరము నుండి పట్టణములలోని భవంతుల నుండి, నగర భవనాగ్రముల నుండి, భారత వీధులలో ప్రతి వాతాయనము నుండి, జాతీయ పతాక విమ్ము చే నన్నల చిమ్ము చున్నది. భారత జాతీయ స్వాతంత్ర్యమును ప్రకటించు చున్నది.

అది యభినవ భారత పతాకయే కాదు- అభినవ స్వాతంత్ర్య పతాక యది. దాని నీడలయందు రణ దేవతా కాలమూర్తి తారాడుట లేదు. అసిధారలలో ధన శోషణ పిశాచి యుబ్బున బొబ్బరించుటలేదు. అది పశు శక్తి విజయ ఘోష కాదు, దాస్య హేతువు కాదది.

దానిని బట్టిన వారి నెత్తురు దక్క మఱి యెవ్వరి నెత్తురు చుక్కయు జింద నక్కఱ లేదు. సత్యప్రేమలు దక్క మఱి యెట్టి యుడుగరలు సర్పింపరాదు.

అభినవ భారతమునకు పతాకా ధారణము నాటి మహాబల మున్నదియును లేదు. ఆ నాత్రికంబు మహాగర్వ మున్నదియును లేదు. "ఝండా ఊంచారహే హమారా" యను సచ్చైతన్యదము రోదసీ కుహరమున బొబ్బరిల్లిన నాటి సౌభాగ్యము యింక యున్నదియును లేదు.

జాతీయ పతాక సమున్నతమై ఎగురుచున్నది సత్యవంతుల పతాక, శౌర్యవంతుల పతాక,— నీలాకాశ భవన వీటంకముల, జాతీయ వీరుల మహోన్నత హృదయగోళముల, అభినవ హిందుస్థాన భవితవ్య శిఖరముల జాతీయ పతాక మహోత్తాల రమ్యమై వెలుగొందుచున్నది.

భారత జాతీయ కేతన రాజము సగర్వ రేఖ దోలుగాడు చున్నది. సత్యవంతుల కేతనము, శూరవర్యుల కేతనము, సగర్వోత్తాల శిఖరమై విరాజిల్లుచున్నది. ఆప తాప లాడించు వాయు వీచి స్పర్శా గర్వము, తన్ను ధరించిన పుణ్యహస్త స్పర్శా గర్వము, భవిష్యద్భారత దివ్య దర్శన గర్వము— అను మూర్తీభవించినది.

జాతీయ ధ్వజము మిలమిల లాడుచున్నది. సత్యవంతుల ధ్వజము, శూరవర్యుల ధ్వజము, సూర్య తేజ మండితమైన యాకాశ సీమలో, మచ్చలేని మహాప్రతిష్ఠా ప్రభావమున, స్వాతంత్ర్యాశా దీప్తి జ్వాలలతో జ్యోతిర్మయ మూర్తియై యున్నది.

సత్యవంతుల పతాక,
శూర వర్యుల పతాక.

కొద్దిలో అది
స్వతంత్ర వీరుల పతాక
కానున్నది.

(కృష్ణా పత్రిక)

కావలయును

నిజాం రాష్ట్రములో ప్రతిజిల్లా తాలూకాలలో చీఫ్ ఏజంటు సబ్ ఏజంటు

నెలకు [illegible] జీతముల మీద కావలయును

వివరములకు —

[illegible] రాఘవయ్య అసిస్టెంటు [illegible]

(కొన్సెంటు ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్) [illegible]

దక్కన్ హేరాయిల్ (రిజిస్టరు)

[illegible]

మేనేజరు దక్కన్ హేరాయిల్ కంపెని

Deccan Hairoil Co

పురానా హావేలీ వెనుక హైదరాబాదు

బి. జి. చిమల్‌గీకర్ [illegible] హైదరాబాదు

B G Chemal gikar

వ్యాపార మభివృద్ధి జెందుటకు

[illegible]

అంతర్నిధి

[illegible]

భారతీయ కంపెని

అందరికి [illegible]

[illegible]

వర్తకులందరిచే

విక్రయింపబడుచున్న

ఆతంక నిగ్రహ మాత్రలు

ప్రపంచమం దంతటను ప్రసిద్ధిజెందినవి.

[illegible] జ్వరము [illegible] నివారింపబడును.

[illegible] రు. 1.0.0

పూర్తి వివరములు [illegible] వ్రాయుడు.

ఆతంక నిగ్రహ ఫార్మసీ

[illegible]

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 డి. ఆర్. మూర్తి బుక్ స్టాల్ సెల్లరు & స్టేషనరు గౌలిగూడ
2 నా. గౌరీశంకరవర్మ గారు రెసిడెన్సీబజారు
3 టి. ధర్మయ్యాచార్యులు గారు భువనగిరి
జానపల్లిగూడ

REG No N 45

Reg. No. M. 2185

గోలకొండపత్రిక

సుల్తాను బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౨-౦-౦
అర్ధ ,,	[illegible]
విడి పత్రిక	[illegible]

Perintad and published by G. Ramakrishna Reddy at the Golakonda Power Press, Hyderabad. Editor [illegible]